స్టేషన్‌ఘన్‌పూర్ : చింతగట్టు సమ్మక్క జాతరకు హాజరైన కలెక్టర్ శివలింగయ్య

నర్మెట : అమ్మాపురంలో అమ్మవార్లకు బంగారం సమర్పిస్తున్న డీసీపీ, సీఐ, ఎస్సై

నర్మెట : అమ్మాపురంలో వనదేవతలకు మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

స్టేషన్‌ఘన్‌పూర్ : ఇప్పగూడెంలో మొక్కులు చెల్లిస్తున్న దేవాదాయ శాఖ సిబ్బంది

స్టేషన్‌ఘన్‌పూర్ : తాటికొండ సమ్మక్క జాతరలో మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

చిల్పూరు : జాతరలో మేకతో భక్తుల మొక్కులు

చిల్పూరు : శ్రీపతిపల్లిలో వనదేవతల గద్దె వద్ద భక్తులు

చిల్పూరు : లింగంపల్లిలో డాబర్ ఇండియా ప్రొడక్ట్స్‌ను ఉచితంగా భక్తులకు అందజేస్తున్న మాజీ సర్పంచ్ రవీందర్, అధికారులు

వనదేవతలకు మొక్కులు

- అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు
- కలెక్టర్ శివలింగయ్య, డీసీపీ సీతారాం పూజలు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 23 : వనదేవతలు సమ్మక్క, సారలమ్మను భక్తులు శుక్రవారం దర్శించుకున్నారు. అమ్మవార్లకు పూజలు చేసి మొక్కులు చెల్లించారు. మండలంలోని తాటికొండ మల్లన్నగండి రిజర్వాయర్ సమీపంలోని సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద శుక్రవారం భక్తులు పోటెత్తారు. ఇప్పగూడెం, కోమటిగూడెం, రంగరాయగూడెం, అక్కపల్లిగూడెం గ్రామాల పరిధిలోని ఇప్పగూడెం చింతగట్టు జాతరకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. బుధవారం సారలమ్మ, గురువారం సమ్మక్క కొలువు దీరడంతో ఇద్దరు దేవతలను శుక్రవారం దర్శించుకున్నారు. భక్తులకు అసౌకర్యాలు లేకుండా ఉత్సవ కమిటీతో పాటు, దేవాదాయ శాఖ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఏర్పాట్లు తీసుకున్నారు. మరోవైపు ఇప్పగూడెం చింతగట్టు జాతరను కలెక్టర్ శివలింగయ్య, జాయింట్ కలెక్టర్ పింకేశ్‌కుమార్, ఆర్డీవో వాసం రామ్మూర్తి దర్శించుకున్నారు. వీరి వెంట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సీఐ ముస్కు రాజు, బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, పీఆర్ ఏఈ రామకృష్ణారావు, ఉత్సవ కమిటీ బాధ్యులు శిరీష్‌రెడ్డి, జాతర కమిటీ మాజీ చైర్మన్ మందపురం ఎల్లగౌడ్, తాటికొండ జాతర చైర్మన్ కోరుకొప్పుల మహేందర్ గౌడ్, ఎంపీటీసీ నెలమంచి శైలజాఅజయ్ రెడ్డి, తోట వెంకన్న, మంద రాజు, కత్తుల కట్టయ్య, విష్ణు, కోరుకొప్పుల మధు, నీల చిరంజీవి, ఉమ్మగోని అకిల్, లారా, మనోజ్, రాజయ్య, పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, సత్యం, సంతోష్ ఉన్నారు.

అమ్మాపురంలో..

నర్మెట : వనదేవతల జాతర వైభవంగా కొనసాగుతోంది. వేడుకల్లో భాగంగా శుక్రవారం మండలంలోని అమ్మాపురంలో సమ్మక్క-సారలమ్మ తల్లులను భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు, గోవిందరాజుకు సైతం మొక్కులు చెల్లించుకున్నారు. ఎత్తు బంగారం, పసుపు కుంకుమ, కొబ్బరికాయలు సమర్పించారు. మరోవైపు పోలీసు అధికారులు వనదేవతలను దర్శించుకున్నారు. ఈ మేరకు జనగామ డీసీపీ సీతారాం, రఘునాథపల్లి సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్, నర్మెట ఎస్సై కన్నెబోయిన శ్రీకాంత్ యాదవ్ తల్లులకు బంగారం సమర్పించారు. వారి వెంట డీసీసీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ జగన్, బాల్‌నర్సు, బైరగోని సురేందర్, కుంటి సిద్ధయ్య, గంగం సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

చిల్పూరు మండలంలో..

చిల్పూరు : మండలంలోని లింగంపల్లి, శ్రీపతిపల్లి, చిల్పూరు, ఫత్తేపూర్-గార్లగండతండాలో కొలువుదీరిన సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద భక్తులు మొక్కలు చెల్లించారు. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు బంగారం, పసుపు, కుంకుమను సమర్పించారు. డప్పుచప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య అమ్మవార్లకు పూజలు చేశారు. వనదేవతలను జనగామ డీసీపీ సీతారాం, రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్ యాదవ్, చిల్పూరు ఎస్సై బొల్లం వినయ్‌కుమార్, డీపీవో రంగాచారి దంపతులు, డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధీర్, బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పోలెపల్లి రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. అనంతరం

ఫిబ్రవరి

స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేరిట డాబర్ ఇండియా ఉత్పత్తులను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి జాతర వైస్ చైర్మన్ రావుల పల్లి వెంకటేశ్వర్లు, శ్రీపతిపల్లి చైర్మన్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, వైస్ చైర్మన్ పుట్ట రాజు, చిల్పూరు జాతర చైర్మన్ బొల్లం రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, ఫత్తేపూర్ చైర్మన్ బానోత్ హుస్సేన్‌నాయక్, మాజీ సర్పంచ్ ఎద్దు నూరి రవీందర్, ఎడవెల్లి విజయ, కొయ్యడ సత్తయ్య, రచ్చ రవీందర్, కంకటి రాజన్న, కుమార్, బాలరాజు, నాయకులు కంకటి నరేందర్, లింగంపల్లి జాతర ఈవో చిందం వంశీ, ఎంపీవో శ్రీపాద మధుసూదనాచారి, సీనియర్ అసిస్టెంట్ రాజిరెడ్డి, అపరాదపు రాజు, పంచాయతీ కార్యదర్శిలు శ్రీకాంత్, బాబు, మధుసూదన్, రాంబాబు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : ఇప్పగూడెం సమ్మక్క, సారలమ్మ జాతరకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు

కలెక్టర్‌గా రిజ్వాన్ బాషా షేక్

- జీఏడీకి శివలింగయ్య బదిలీ

జనగామ, ఫిబ్రవరి 23 (నమస్తే తెలంగాణ) : జనగామ కలెక్టర్‌గా రిజ్వాన్ బాషా షేక్ నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం పలు జిల్లాల్లో ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న రిజ్వాన్ బాషాను జనగామ కలెక్టర్‌గా బదిలీ చేసింది. ఇక్కడ పనిచేస్తున్న సీహెచ్ శివలింగయ్యను హైదరాబాద్‌లోని జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌కు బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

పొదుపు సంఘాల సభ్యులతో నాగాలండ్ బృందం

పొదుపు సంఘాలను కలిసిన
నాగాలాండ్ బృందం

లింగాలఘనపురం, ఫిబ్రవరి 23 : మండల కేంద్రంలోని శుభాంజలి మండల సమాఖ్య, సంతోషిమాత గ్రామైక్యసంఘం సభ్యులను శుక్రవారం నాగాలాండ్ ఈజీఎస్ బృందం కలిసింది. మహిళా పొదుపు సంఘాలు సాధిస్తున్న ప్రగతిని, పని తీరును పరిశీలించింది. రుణాల వివరాలు, రికార్డుల నమోదు, వ్యాపార లావాదేవీలను అవగాహన చేసుకుంది. తమ వద్ద కూడా ఇలాంటి పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి ప్రగతిని సాధించాలని నిర్ణయించినట్లు నాగాలాండ్ బృందం తెలిపింది. ఈ కార్యక్రమంలో ఏపీఎంఏఎస్ అధికారి శ్రీనివాస్, ఏపీఎం శంకరయ్య, సీసీలు శ్రీకాంత్‌రెడ్డి, వెంకట్, శ్రీమతి, మల్లేశం, సీబీవో ఆడిటర్ గోవర్ధన్‌రెడ్డి, శ్రీధర్, వీవోఏలు తహరాబేగం, స్వాతి, పద్మ ,సంధ్యరాణి, కోశాదాకారి అరుణ పాల్గొన్నారు.

25న జిల్లా స్థాయి కబడ్డీ జట్టు ఎంపిక

రఘునాథపల్లి, ఫిబ్రవరి 23: మండలంలోని గోవర్ధనగిరిలో ఈనెల 25న జిల్లా స్థాయి కబడ్డీ జట్టు ఎంపిక జరుగుతుందని కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ ఎర్రోళ్ల కుమార్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు మార్చి 2, 3, 4, తేదీల్లో నల్లగొండ జిల్లాలో జరిగే 70వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు 85 కిలోలలోపు బరువు ఉండాలని అన్నారు. క్రీడాకారుల ఎంపిక పోటీలకు కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తోటకూరి గట్టయ్య యాదవ్, జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి, కోశాధికారి ఎదునూరి ఉప్పలయ్య, సంయుక్త కార్యదర్శి డాక్టర్ టీ వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు హాజరవుతారని తెలిపారు. మరిన్ని వివరాలకు 9441636095, 9010255898 నంబర్లను సంప్రదించాలన్నారు.

అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

చండికా అమ్మవారికి పూజలు

పాలకుర్తి ,ఫిబ్రవరి 23: స్వయంభు సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి కొలువుదీరిన మండల కేంద్రంలోని క్షీరగిరి క్షేత్రంలో చండీకా అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం అమ్మవారికి ప్రీతికరమైన రోజు కావడంతో అభిషేకాలు, అర్చనలు కొనసాగించారు. భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలతో పాటు ఆశీర్వచనాలు అందించారు. మరోవైపు కొండ దిగువన ఉన్న సుబ్రహ్మణ్యస్వామి, ఆంజనేయ స్వామి ఆలయంలోనూ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు దేవగిరి ఆనిల్‌శర్మ , దేవగిరి సునిల్‌శర్మ పాల్గొన్నారు.

నేడు గిరి ప్రదక్షిణ

పాలకుర్తి మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం గిరిప్రదక్షిణ నిర్వహిస్తున్నట్లు అర్చకులు తెలిపారు. ఉదయం 5 గంటలకు ప్రారంభమయ్యే గిరిప్రదక్షిణలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

గణితంలో ప్రసాద్‌కు డాక్టరేట్

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 23 : మండలంలోని సముద్రాలకు చెందిన కంచనపల్లి ప్రసాద్ గణిత శాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందారు. నిరుపేద కుటుంబానికి చెందిన ప్రసాద్ చిన్నప్పటి నుంచి చదువులో రాణిస్తున్నారు. కామన్ ఫిక్స్‌డ్ పాయింట్ థీరమ్స్ ఫర్ వేరియస్ కాంట్రాక్షన్స్ ఇన్ ఎస్ మెట్రిక్ అండ్ మల్టిప్లికేటివ్ ఎస్ మెట్రిక్ స్పేసెస్ అనే అంశంపై చేసిన పరిశోధనకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ ప్రకటించారని ప్రసాద్ తెలిపారు. ఐఐటీ మద్రాస్ నుంచి గణిత శాస్త్రంలో ఎంఎస్ పూర్తి చేశారు. 13 ఏళ్లుగా శాతవాహన విశ్వవిద్యాలయంలో గణితశాస్త్ర అధ్యాపకుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ప్రసాద్‌ను అధ్యాపకులతోపాటు సముద్రాల వాసులు అభినందించారు.

బచ్చన్నపేటలో బోనాలతో వెళ్తున్న భక్తులు

ఘనంగా మడేలేశ్వరస్వామి ఉత్సవాలు

బచ్చన్నపేటలో వైభవంగా బోనాలు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 23 : రజక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మడేలేశ్వరస్వామి ఉత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా మూడోరోజు శుక్రవారం భక్తులు డప్పుచప్పుళ్లతో ఆలయం వరకూ బోనాలతో ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి పూజలు చేశారు. చల్లంగ చూడు తల్లీ అని కొబ్బరికాయలు కొట్టి, నూతన వస్త్రాలు సమర్పించారు. ప్రజలంతా పాడి పంటలతో ఆనందంగా ఉండాలని మొక్కుకున్నారు.

మన్‌సాన్‌పల్లిలో ముగిసిన జాతర

బచ్చన్నపేట, ఫిబ్రవరి 23 : మండలంలోని మన్‌సాన్‌పల్లిలో మూడు రోజులుగా జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర శుక్రవారం ముగిసింది. ఈ నెల 20న ప్రారంభమై నాలుగు రోజులపాటు కొనసాగింది. జాతర కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు కొనసాగాయి. చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిగా భక్తజనం హాజరై మొక్కులు చెల్లించుకుంది. చల్లంగ చూడు సమ్మక్క తల్లీ అని వేడుకున్నారు. రెండేళ్లకోసారి నిర్వహించే జాతరలో భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE

★ఈ రోజే ఇల్లు కట్టుకోవచ్చు-కాటేజ్/గెస్ట్‌హౌజ్/కొరకు 1 గజం రూ|| 3000/- మాత్రమే. నేషనల్ హైవే (వరంగల్) కు 2 కి.మీ., యాదగిరి గుట్టకు 4 కి.మీ., ఇండ్ల మధ్యలో - లిమిటెడ్ ప్లాట్లు A. ప్రవళిక 9581478475
NTW-323017

WANTED

jobs Apply Now!

★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

రాజయ్యను కాంగ్రెస్‌లోకి తీసుకోవద్దు

- మేడారం వెళ్లే ఆర్టీసీ బస్సుకు కార్యకర్తల ఫ్లెక్సీలు

మేడారం వెళ్తున్న ఆర్టీసీ బస్సుకు ఫ్లెక్సీ కట్టిన కాంగ్రెస్ శ్రేణులు

స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 23 : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవద్దంటూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి మేడారం వెళ్తున్న ఆర్టీసీ బస్సుకు ఆ పార్టీ శ్రేణులు ఫ్లెక్సీ కట్టారు. శుక్రవారం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ మహిళా ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఆర్టీసీ బస్సులో మేడారంకు వెళ్లారు. తాము వెళ్తున్న బస్సుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి విజ్ఞప్తి చేస్తూ నినాదాలతో ఫ్లెక్సీ కట్టారు. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ను పార్టీలోకి తీసుకుంటే నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. ఈ విషయంలో మీరు మనుసు మార్చుకోవాలని తెలుపుతూ నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుల వినూత్న నిరసన నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.

చింతగట్టు జాతరలో విద్యుత్ శాఖ డీఈ హుస్సేన్‌నాయక్

విద్యుత్ సిబ్బందికి డీఈ అభినందన

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 23 : మండలంలోని ఇప్పగూడెం, కోమటిగూడెం, రంగరాయగూడెం, అక్కపల్లిగూడెం గ్రామాల పరిధిలో జరుగుతున్న చింతగట్టు సమ్మక్క జాతరలో విద్యుత్ సిబ్బంది సేవలను ఆ శాఖ ఆపరేషన్స్ డీఈ మాలోత్ హుస్సేన్‌నాయక్ అభినందించారు. శుక్రవారం వనదేవతలను సందర్శించి పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతరకు వేలాదిగా భక్తులు తరలివచ్చారని తెలిపారు. విద్యుత్ సరఫరాలో లోపం లేకుండా చూసిన సిబ్బందిని హుస్సేన్‌నాయక్ అభినందించారు. కార్యక్రమంలో ఏడీఈ వంశీకృష్ణ, ఏఈ శివకుమార్, లైన్‌మెన్లు కాలురాం, సాయిబాబ, సురేందర్, రాము, వెంకటేశ్ పాల్గొన్నారు.

జంపన్నను తీసుకువెళుతున్న పూజారులు

జంపన్న తిరుగుపయనం

కన్నెపల్లికి తీసుకువెళ్లిన పూజారులు

తాడ్వాయి, ఫిబ్రవరి 23: సమ్మక్క కొడుకు జంపన్న తిరుగుపయనమయ్యాడు. కన్నెపల్లిలోని జంపన్న గుడికి డోలి వాయిద్యాల నడుమ పూజారులు తీసుకెళ్లారు. మంగళవారం పూజారి పోలబోయిన సత్యం, రక్షకుడు గొంది సాంబశివరావు జంపన్న వాగు ఒడ్డున గద్దెపై ప్రతిష్ఠించారు. నాలుగు రోజులపాటు భక్తులకు దర్శనమిచ్చిన జంపన్నను పూజారి సత్యం శుక్రవారం రాత్రి 7.55 గంటలకు రహస్య పూజలు నిర్వహించిన అనంతరం జంపన్న, హనుమాన్ పడిగెలను కన్నెపల్లిలోని గుడికి తీసుకెళ్లారు.

భక్తులతో కిక్కిరిసిన రామప్ప

రామప్పలో దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

వెంకటాపూర్, ఫిబ్రవరి 23 : రామప్ప దేవాలయం మేడారం శుక్రవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. తిరుగుప్రయాణంలో రామప్పను సందర్శించడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. రామలింగేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు భక్తులకు హారతి ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మామిడి చెట్టు కింద గల శివలింగం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించారు. ఆలయ ప్రాముఖ్యతను గైడ్ల ద్వారా తెలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఆలయ పరిసరాల్లో, నందిశ్వరుడి వద్ద ఫొటోలు దిగుతూ ఆహ్లాదంగా గడిపారు.

మేడారంలో గుండెపోటుతో ఇద్దరు మృతి

ఏటూరునాగారం, ఫిబ్రవరి 23 : మేడారం జాతరలో శుక్రవారం ఇద్దరు భక్తులు గుండెపోటుతో మృతి చెందారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తాడేపల్లికి చెందిన సాంబయ్య(40), పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన బుధారపు లక్ష్మి(68) తల్లుల దర్శనానికి వచ్చారు. ఈ ఇద్దరు జాతరకు వచ్చి మృతిచెందడంతో ఆయా కుటుంబాల్లో విషాదం అలుముకుంది.

వాజేడు మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆగిఉన్న లారీని ఢీకొన్న వాహనం
- ఇద్దరు మృతి, డ్రైవర్‌కు గాయాలు
- మృతుల్లో సీఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్

లారీని వెనుక నుంచి ఢీకొన్న తుఫాన్ వాహనం

వాజేడు, ఫిబ్రవరి 23 : ములుగు జిల్లా వాజేడు మండలంలోని పాయబట్ల గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని తుఫాన్ వాహనం ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు మృతిచెందగా డ్రైవర్ గాయపడ్డాడు. వివరాలిలా ఉన్నాయి.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి తాడ్వాయి మండలం మేడారానికి వెళ్తున్న తూఫాన్ వాహనం పాయబట్ల గ్రామం వద్ద ఆగి ఉన్న లారీని శుక్రవారం ఢీకొంది. ఈ సంఘటనలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం మిల్కపల్లి పోలీస్టేషన్ పరిధి కొంగుపల్లి గ్రామానికి చెందిన పరాట సురేశ్(18), పేరూరు పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న సీఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ పెరుమాళ్(50) మృతి చెందగా డ్రైవర్‌కు గాయాలయ్యాయి. వెంకటాపురం సీఐ బండారు కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారం వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.